



🌐 : www.aknu.edu.in
✉ : nannayavani@aknu.edu.in
▶ : nannayanewstv
f : Adikavi Nannaya University
✆ : 9701293231

For Internal Circulation Only

# నన్నయ వాణి

An in-house Weekly Newsletter

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, రాజమహేంద్రవరం - ఆంధ్రప్రదేశ్

Accredited by NAAC with 'B+' Grade, ISO 9001 : 2015 & AICTE Certified

గౌరవ సంపాదకులు
ఆచార్య కొప్పిరెడ్డి పద్మరాజు
ఉపకులపతి

ప్రధాన సంపాదకులు
ఆచార్య గోడి సుధాకర్
కులసచివులు

సంపాదకులు
డా.తలారి వాసు, సహాయాచార్య, తెలుగు శాఖ
పువ్వల ఆనంద్, ప్రజా సంబంధాల అధికారి, కోఆర్డినేటర్, మీడియా సెల్

సంపుటి : 3 | సంచిక : 50 | 11-09-2023 | పుటలు : 4



## సెప్టెంబర్ 14 హిందీ దివస్




1949లో భారత రాజ్యాంగసభ దేవ నాగరి లిపిలో రాసిన హిందీని రిపబ్లిక్ ఆఫ్ ఇండియా యొక్క అధికారిక భాషగా సెప్టెంబర్ 14న స్వీకరించినందున ఆరోజును హిందీ దివస్ గా జరుపుకుంటూ ఉంటాం. హిందీ దివస్ శుభాకాంక్షలు!!

- నన్నయవాణి

## సెప్టెంబర్ 15 ఇంజనీర్స్ డే




భారతదేశాభివృద్ధికి అన్ని రంగాలలో కృషి చేస్తున్న ఇంజనీర్స్ కి, బోధనా రంగంలో ఉన్న ఇంజనీరింగ్ అధ్యాపకులకు, విద్యార్థులకు ఇంజనీర్స్ డే శుభాకాంక్షలు!!

- నన్నయవాణి


## సెప్టెంబర్ 16 ప్రపంచ ఓజోన్ దినోత్సవం



ఆజాను బాహులారా! ఓజోను పొరను రక్షించండి!!

- నన్నయవాణి

## మంచిమాట



పదిమంది మిత్రులతో కూర్చుని ఒకరి గురించి చెడుగా మాట్లాడటం కన్నా, ఒంటరిగా కూర్చుని ఒక మంచి పుస్తకం చదవటం ఎంతో మేలు.

- అబ్దుల్ కలామ్

# రాధాకృష్ణన్‌ను ఆదర్శంగా తీసుకోవాలి



రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**05.09.23 (మీడియాసెల్)**
ఉపాధ్యాయ వృత్తి నుండి రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ను గురువులు ఆదర్శంగా తీసుకోవాలని రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్ తెలిపారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ సెమినార్ హాల్ లో గురుపూజోత్సవ కార్యక్రమం సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి రిజిస్ట్రార్, యూనివర్సిటీ అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి నుంచి భారత ప్రథమ పౌరుడి స్థాయికి ఎదిగిన మహనీయుడు రాధాకృష్ణన్ అని కొనియాడారు. రాష్ట్రపతిగా కంటే తత్వవేత్తగానే ఆయన ప్రపంచానికి ఎక్కువగా పరిచయమయ్యారని చెప్పారు. భారతీయ తాత్విక దృక్పథాన్ని ప్రపంచ దేశాలకు అందించిన గొప్ప వ్యక్తుల్లో ఒకరిగా ఆయన నిలిచారన్నారు. రాధాకృష్ణన్ మైసూర్‌లోని మహారాజా కళాశాల నుంచి బదిలీ అయినప్పుడు ఆయనకు విద్యార్థులు మరిచిపోలేనిరీతిలో వీడ్కోలు పలికారని గుర్తుచేసారు. విద్యార్థులు తమ భుజాలపై రాధాకృష్ణన్‌ను ఊరేగింపుగా తీసుకెళ్లి వీడ్కోలు పలికారని ఈ అద్భుత సంఘటన భారతదేశంలో గురుస్థానానికి చిహ్నంగా నిలుస్తుందన్నారు. రాజమహేంద్రవరం ఆర్ట్స్ కాలేజ్ లోను, విశాఖపట్నం ఆంధ్రవిశ్వవిద్యాలయంలోను ఆయన అందించిన సేవలు విశేషమైనవని ప్రస్తావించారు. మహనీయుల ఆశయ సాధనకు అనుగుణంగా గురువులంతా సమాజ శ్రేయస్సు కోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ఆచార్య పి.సురేష్ వర్మ అధ్యక్షులుగా డా.ఎం.గోపాలకృష్ణ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ గా వ్యవహరించారు. సమావేశంలో ఆచార్య కె.శ్రీరమేష్, ఆచార్య డి.జ్యోతిర్మయి, డా.పి.వెంకటేశ్వరరావు, డా.పి.విజయనిర్మల, డా.బి.జగన్మోహనరెడ్డి, డా.కె.వి.స్వామి, డా.కె.నూకరత్నం, ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలను తెలియజేసారు.

# నన్నయ వర్సిటీ అభివృద్ధిపై తొలి ఈసీ సమావేశం

**04.09.23 (మీడియాసెల్)**
ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం అభివృద్ధిపై నూతనంగా నియమితులైన ఎగ్జిక్యూటీవ్ కౌన్సిల్ మెంబర్స్ చర్చించారు. సోమవారం యూనివర్సిటీలో వీసీ ఆచార్య కె.పద్మరాజు అధ్యక్షత ఈసీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య కె.హేమచంద్రరెడ్డి ఆన్లైన్ లో హాజరై నూతనంగా నియమితులైన ఈసీ మెంబర్స్ కు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సమావేశంలో ఈసీ చైర్మన్ ఆచార్య కె.పద్మరాజు, రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, నూతన ఈసీ సభ్యులు ఆచార్య పెనుమెత్స సురేష్ వర్మ, యూనివర్సిటీ కాలేజ్ ప్రిన్సిపాల్ డా.పి.విజయనిర్మల, అనుబంధ కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.జ్యోతి, యూనివర్సిటీ కాలేజ్ అధ్యాపకురాలు డా.కె.నూకరత్నం, అనుబంధ కళాశాల అధ్యాపకురాలు వసంతలక్ష్మి, ఈ.డి.సి.ఐ.ఎల్ జనరల్ మేనేజర్ షేక్ సులేమాన్, లిటిల్ రోస్ డిగ్రీ కాలేజ్ ప్రెసిడెంట్ అండ్ కరస్పాండెంట్ గంధం నారాయణరావు, దేవి ఆక్వాఫీడ్స్ జనరల్ మేనేజర్ రాజ్ కుమార్, కమర్షియల్ టేక్సేస్ ఫార్మర్ అడిషనల్ కమీషనర్ వై.సత్యనారాయణ హాజరయ్యారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలోని విద్య, పరిపాలన తదితర అంశాలపై చర్చించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నూతనంగా చేపట్టనున్న అధ్యాపక పోస్టుల భర్తికి సంబంధించిన రేషనలైజేషన్ విషయాలపై చర్చించారు. ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులందరికీ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ఆయా రంగాల్లో ఉన్న ఈసీ మెంబర్స్ ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని భవనాల నిర్మాణానికి కృషి చేస్తున్నామని వీసీ తెలియజేసారు. నూతనంగా నియమితులైన ఈసీ సభ్యులంతా విశ్వవిద్యాలయ అభివృద్ధికి కృషి చేయాలని వీసీ సూచించారు.



# సంపాదకీయం



రాజరాజనరేంద్రుడు

# కట్టుకథ

జీవిస్తున్న వారిపై అపవాదులు వస్తే తమ నిష్కళంకతను నిరూపించుకోవడానికి అవకాశం ఉంది కానీ మరణించిన వారిపై అపవాదులువస్తే పాపం వారేం చేస్తారు. 11 వ శతాబ్దంలో జీవించిన నన్నయ గురించి 16వ శతాబ్దం తర్వాత జీవించిన కాకునూరి అప్పకవి "అరణ్యపర్వం రాస్తున్న సమయంలో పిచ్చి పట్టి నన్నయ అరణ్యాల్లోకి వెళ్లిపోయాడని" రాశారు. నన్నయ గారి మీద చల్లిన బురద అది. ఆ మధ్యలో 600 సంవత్సరాలు ఎక్కడా ఇటువంటి మాటలేదు. అలా కాదని నిరూపించుకోవడానికి నన్నయగారు లేరు కదా! ఈ కట్టు కథ వలన అప్పకవి చేతులకు మాత్రం బురద మిగిలింది.వాగను శాసనడైన నన్నయ గారికి వచ్చిన నష్టం అయితే మాత్రం ఏమీలేదు. అపవాదులు అంటే ఇలా ఉంటాయి.అపవాదు వేయటం పాపకార్యం కూడా.

రాజరాజ నరేంద్రుడు నిష్కళంక మూర్తి. ఆయన గొప్పతనాన్ని మహాభారతంలో అవతారికలో "విశుద్ధ యశశ్శరదిందు చంద్రికా రాజిత సర్వలోకుడని" తెలియజేసింది. మహారాష్ట్రలోని మాళవదేశం మాంధాతపురానికి చెందిన రాజమహేంద్రుడు కథలోని చౌరంగనాథుడు, రత్నాంగి, చిత్రాంగి పాత్రలను (తన కుమారుడైన సారంగధరునికి భార్యగా ఎంపిక చేసిన చిత్రాంగిని రాజు తానే పెళ్లి చేసుకున్నాడని,చిత్రాంగి ఆడిన నాటకంలో కుమారుణ్ణి వధించాడని...) ఆంధ్రదేశంలోని రాజమహేంద్రవరానికి రాజరాజ నరేంద్రునికి అంటగట్టారు. మహారాష్ట్ర కథల్లోని చౌరంగనాథుడు రాజమండ్రిలో సారంగధరుడయ్యాడు.రాజమండ్రి లో సారంగధర మెట్ట, చిత్రాంగి ప్యాలస్ పుట్టుకొచ్చాయి.

16వ శతాబ్దానికి చెందిన దోనూరి కోనేరునాథకవి ద్విపద కావ్యంలో రాజమహేంద్రుని కథను రాజరాజ నరేంద్రునికి ఆపాదించాడు. మధ్యలో ఆరు వందల సంవత్సరాలుగా లేని కథ తరువాత 400 సంవత్సరాలలో చిలవలు పలవలయింది. చోళ చాళుక్యుల వాస్తవ చరిత్రలో నిష్కళంకుడైన రాజరాజనరేంద్రుడు సారంగధర చరిత్రలో రాజరాజుగా మిగిలాడు. ఈ "అపవాదు"ను ఎవరు తొలగిస్తారు. ఎవరికి పని. ఎవరికీ నష్టం లేదు. లాభం అంతకన్నా లేదు. ఆంధ్రుల చరిత్ర పుటలకు అంటుకున్న బురద వలన ఎవరికి ఇబ్బంది. ఎవరికి అపవాదు?

"ఆంధ్ర కేసరి" సినిమా కోసం ఆరుద్ర గారు 'వేదంలా ఘోషించే గోదావరి అమరధామంలా శోభిల్లే రాజమహేంద్రి' పాట రాస్తూ అందులో కట్టుకథల చిత్రాంగి కనక మేడలు... అన్నారు. అంతటి చరిత్ర సాహిత్య పరిశోధకుడైన ఆరుద్ర గారు అది "కట్టుకథ" అని రాసిన తర్వాత కూడా ఇంకా మనం చిత్రాంగి,రత్నాంగి,సారంగధరుడు వంటి సందర్భాలను రాజరాజ నరేంద్రునికి, రాజమహేంద్రవరానికి ముడిపెట్టి మాట్లాడటం కానీ, ఎక్కడా రాయటం కానీ చేయకూడదు సరికదా సందర్భం వచ్చినప్పుడు అది ఒక కట్టుకథ అనే విషయాన్ని చెప్పాల్సిన అవసరం,బాధ్యత తెలుగు వారందరిపైనా ఉంది.

ఎదుటివారిపై బురద చల్లాలంటే ముందు మనచేతుల్ని బురదలో పెట్టాలి.ఇతరుల్ని బురద చేయాలంటే ముందు మనం బురద అవుతున్నామని తెలుసుకోవటం చాలా అవసరం

# కాకినాడ క్యాంపస్ లో గురుపూజోత్సవం

ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎంఎస్ఎన్ క్యాంపస్ కాకినాడ నందు శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని క్యాంపస్ ప్రిన్సిపల్ డా.ఎం. కమలకుమారి అధ్యక్షతన ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నూతనంగా నియమితులైన ఆదికవి నన్నయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి.సుధాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చేసిన సేవలను





కృషిని వివరించారు. అధ్యాపకులు అందరూ ఆదర్శంగా తీసుకోవాలని తెలియజేశారు. గొప్ప విజ్ఞానవంతుడైన సర్వేపల్లి 11 సార్లు నోబెల్ శాంతి బహుమతికి, 16 సార్లు నోబెల్ సాహిత్య బహుమతికి నామినేట్ అయ్యారని తెలిపారు. అలాగే ఎం.ఎస్.ఎన్. క్యాంపస్ అభివృద్ధి పనులు ముమ్మరంగా సాగుతున్న దశలో రానున్న రోజుల్లో మరిన్ని కోర్సులు, అంతర్ రహదారుల నిర్మాణం వంటి అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ ప్రశాంతిశ్రీ ,డా.ఎం. పోచయ్య, డా.అజయ్ రతన్, డా.గోపి, డా.విజయశ్రీ, డా.కె.వి వరప్రసాద్, డా.స్టీఫెన్, డా. శ్రీనివాస్ తదితర అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొని సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. అనంతరం రిజిస్ట్రార్ ను సన్మానించి జ్ఞాపిక అందజేశారు.

### కెల్లా శ్రీనివాస్ కుటుంబానికి
## ఆర్థిక సహాయం



ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం డ్రైవర్ గా పని చేస్తూ ఇటీవల మృతి చెందిన కెల్లా శ్రీనివాస్ కుటుంబానికి రూ.2,45,050 ఆర్థిక సహాయాన్ని వీసీ ఆచార్య కె.పద్మరాజు అందజేశారు. ఈ సొమ్ములో రూ.2,30,500 ఐదు సంవత్సరాలు ఫిక్సిడ్ డిపాజిట్ గా శ్రీనివాస్ ఇద్దరు పిల్లల పేరు మీదుగా వేసామని, మిగిలిన సొమ్మును అందజేశామని సిబ్బంది తెలియజేసారు. సహృదయంతో సహకరించిన విశ్వవిద్యాలయ అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బందిని అభినందించారు. భవిష్యత్తులో కూడా శ్రీనివాస్ కుటుంబానికి విశ్వవిద్యాలయ సిబ్బంది అండగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్ విశ్వవిద్యాలయ అధికారులు పాల్గొన్నారు.

### భాస్కరరావు సేవలకు
## అభినందనలు




ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎంఎస్ఎన్ క్యాంపస్ కాకినాడ నందు కంప్యూటర్ సైన్స్ విభాగంలో ఆఫీస్ అసిస్టెంట్ గా సేవలందించి రిటైర్డ్ అయిన బి.భాస్కరరావు సేవలు అభినందనీయమని వీసీ ఆచార్య కె.పద్మరాజు అన్నారు. యూనివర్సిటీలో వీసీ పద్మరాజు భాస్కరరావును అభినందిస్తూ కాకినాడ ఎం.ఎస్.ఎన్ క్యాంపస్ లో 30 సంవత్సరాలు పాటు సేవలందించారని తెలిపారు. క్యాంపస్ లో అందరికంటే మితవాదిగా, సమయపాలన కలిగిన వ్యక్తిగా, తనకు ఇచ్చిన పనిని సక్రమంగా నిర్వర్తించి అందరి మన్ననలు పొందుతూ పని చేశారన్నారు. పదవీ విరమణ అనంతరం విశ్రాంతి కాలంలో కూడా ఆనందంగా, ఆరోగ్యంగా జీవించాలని శుభాకాంక్షలను తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, డా.కె.దీప్తి పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ విద్యార్థులకు అవగాహన సదస్సు

ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ విద్యార్థులకు ఎవేర్నెస్ ఆఫ్ గేట్ మరియు ఉద్యోగ అవకాశాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. జి.ఐ.జి అండ్ ఏసీఈ అకాడమీ హైదరాబాద్ వారి సహకారంతో ఎవేర్నెస్ ఆఫ్ గేట్ మరియు ఉద్యోగ అవకాశాలు కార్యక్రమాన్ని యూనివర్సిటీ సెమినార్ హాల్లో ఏర్పాటు చేసారు. ఈ సదస్సు కు కన్వీనర్ గా విభాగాధిపతిగా డా.బి.కెజియారాణి, కోకన్వీనర్ గా పి.వెంకటరత్నం వ్యవహరించారు. ఈ సెమినార్ కు ప్రముఖ శిక్షణా సంస్థ అయినా ఏసీఈ అకాడమీ నుండి మణిమోహన్ త్రినాథ్ రిసోర్స్ పర్సన్ గా విచ్చేసి విద్యార్థులకు గేట్ ఉత్తీర్ణతకు సంబంధించిన పలు మెలకువలను తెలియజేశారు. నూతన నైపుణ్యాలను పెంపొందించుకొని ఇంజనీరింగ్ సంబంధిత ఉద్యోగ అవకాశాలను పొందే మార్గాలను సూచించారు. గేట్ అర్హత సాధించడం ద్వారా మహారత్న, నవరత్న లాంటి అత్యుత్తమ ప్రభుత్వ ఉద్యోగాలలో చేరవచ్చునని అన్నారు. ఈ సందర్భంగా




ప్రిన్సిపాల్ డాక్టర్ పి. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులకు ఎన్నో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని వాటిని అందుపుచ్చుకునే నైపుణ్యాలను విద్యార్థులు అలవర్చుకోవాలన్నారు. ఇంజనీరింగ్ విద్యకు సంబంధించిన గేట్ పరీక్షలో ఉత్తీర్ణత సాధిస్తే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలు సాధించేందుకు అవకాశం ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ శ్రీవర్మ, డా. డి.శ్రీనివాస్, వి.రంజిత్ నాయక్, కె. శ్రీహర్షరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పాలకమండలి

## ఆచార్య కె.పద్మరాజు - ఉపకులపతి, ఈసీ చైర్మన్



ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతిగా బాధ్యతలు నిర్వహిస్తూ ఈసీ చైర్మన్ గా వ్యవహరిస్తున్నారు. పద్మరాజు గారు జె.ఎన్.టి.యు.కె. లో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ ప్రొఫెసర్ విధులు నిర్వహించారు. టీచింగ్, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్‌లో అపార అనుభవాన్ని సంపాదించుకున్నారు. 30 సంవత్సరాలకు పైగా అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచింగ్ మరియు పరిశోధన అనుభవాన్ని కలిగి ఉన్నారు. 13 మంది పిహెచ్.డి డిగ్రీలు తీసుకున్నారు. మరియు ముగ్గురు పరిశోధన స్కాలర్‌లకు మార్గదర్శకత్వం వహిస్తున్నారు. జాతీయ,అంతర్జాతీయ సదస్సుల్లో 143 కు పైగా పరిశోధన పత్రాలను ప్రచురించారు. జె.ఎన్.టి.యు.కె లో ప్రిన్సిపాల్ గా, ఇండస్ట్రీ ఇన్స్టిట్యూట్ ఇంటరాక్షన్ ప్లేస్‌మెంట్స్ అండ్ ట్రైనింగ్ డైరెక్టర్ గా, అకడమిక్ అండ్ ప్లానింగ్ డైరెక్టర్ గా, అకడమిక్ సెనేట్ కన్వీనర్ గా మరియు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యుని గా విశేష సేవలు అందించారు. ఆయా రంగాల్లో నిష్ణాతులైన వారు యూనివర్సిటీ ఈసీ మెంబర్స్ గా నియమితులయ్యారని ఈసీ మెంబర్స్ కు శుభాకాంక్షలు తెలియజేసారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## ఆచార్య జి.సుధాకర్ - రిజిస్ట్రార్, ఈసీ సెక్రటరీ




ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ గా బాధ్యతలు నిర్వహిస్తూ ఈసీ సెక్రటరీగా వ్యవహరిస్తున్నారు.వీరు ఆంధ్ర విశ్వవిద్యాలయ హ్యూమన్ జెనిటిక్స్ విభాగంలో ఆచార్యులుగా విధులు నిర్వహించారు. ఎం.ఎస్సీ హ్యూమన్ జెనిటిక్స్ తో పాటు ఎంఇడి సైకాలజీ స్పెషల్, పిహెచ్.డి కూడా ఆంధ్ర యూనివర్సిటీలో పూర్తి చేసారు. 30 ఏళ్ళు పాటు అసిస్టెంట్ ప్రొఫెసర్ గా, అసోసియేట్ ప్రొఫెసర్ గా, ప్రొఫెసర్ గా ఏయూలో విధులు నిర్వహిస్తున్నారు. బోధన, పరిశోధన రంగాల్లో అనుభవం కలిగిన ఆచార్యునిగా గుర్తింపు తెచ్చుకున్నారు. ఆచార్య సుధాకర్ మార్గదర్శనంలో 40 మంది పరిశోధకులు పిహెచ్.డి పట్టాలు అందుకున్నారు. అలాగే 15 మంది ఎంఫిల్ విద్యార్థులకు గైడ్ గా వ్యవహరించారు. 140 జనరల్ ఆర్టికల్స్, 2 ఛాప్టర్ బుక్స్, 96 కాన్ఫరెన్స్ ప్రొసీడింగ్స్, 6 ప్రొజెక్టులతో పరిశోధన, ప్రచురణలలో విశేష కృషి చేసారు. ఆంధ్ర యూనివర్సిటీ స్టూడెంట్ ఎఫైర్స్ డీన్ గా, స్పెషల్ ఆఫిసర్ గా, ఆయా ప్రత్యేక పరీక్షలకు రిజినల్ కోఆర్డినేటర్ గా యూనివర్సిటీ పరిపాలన వ్యవహారాల్లో మెరుగైన సేవలందించారు. నూతనంగా నియమితులైన ఈసీ మెంబర్స్ కు శుభాకాంక్షలు తెలియజేసారు. వివిధ విద్య, పరిశోధన, ప్రగతి, ప్లేస్మెంట్ వంటి కార్యక్రమాలతో అభివృద్ధి పథంలో విశ్వవిద్యాలయాన్ని నడిపిస్తామన్నారు.

## ఆచార్య పి.సురేష్ వర్మ - డీన్ అకడమిక్ అఫైర్స్, ఈసీ మెంబర్



ఆదికవి నన్నయ యూనివర్సిటీ డీన్ అకడమిక్ అఫైర్స్‌గా పనిచేస్తూ యూనివర్సిటీ సీనియర్ ప్రొఫెసర్ కేటగిరిలో ఈసీ మెంబర్ గా నామినేట్ అయ్యారు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్‌లో ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఈయన గతంలో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ (ఎఫ్ఎసి) మరియు రెక్టార్‌గా పనిచేశారు. యూనివర్సిటీ కాలేజ్ ప్రిన్సిపాల్ గా, సెనేట్ సభ్యులుగా, కాలేజ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ డీన్ గా, ఐటీ డీన్ గా వివిధ హోదాల్లో సేవలందించారు. ప్రస్తుతం డీన్ అకాడమిక్ అఫైర్స్ బాధ్యతలో సేవలందిస్తున్నారు. ఈసీ మెంబర్ గా నియమించిన అధికారులకు కృతజ్ఞతలు తెలియజేసారు. విశ్వవిద్యాలయ అభివృద్ధి కృషి చేస్తానని అన్నారు.

## డాక్టర్ పి.విజయనిర్మల యూనివర్సిటీ కాలేజ్ ప్రిన్సిపాల్ , ఈసీ మెంబర్




యూనివర్సిటీ కాలేజ్ ప్రిన్సిపాల్ కేటగిరిలో ఈసీ మెంబర్ గా నామినేట్ అయ్యారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ గా విధులు నిర్వహిస్తున్నారు.వీరు సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ ఈసీ మెంబర్ గా కూడా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. యూనివర్సిటీలోని జూవాలజీ విభాగాధిపతిగా, కేంద్రగ్రంథాలయం సమన్వయకర్తగా, యూజీసీ కోఆర్డినేటర్ గా సేవలందిస్తున్నారు. గతంలో నన్నయ యూనివర్సిటీ ఈసీ మెంబర్ గా సేవలందించారు. ఈసీ మెంబర్ గా నియమించిన యాప్షీ చైర్మన్ హేమచంద్రరెడ్డి, వీసీ ఆచార్య కె.పద్మరాజుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ విశ్వవిద్యాలయ అభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేసారు.

## డా.కె.జ్యోతి - గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్, ఈసీ మెంబర్



యూనివర్సిటీ అనుబంధ కళాశాల ప్రిన్సిపాల్ కేటగిరిలో ఈసీ మెంబర్ గా నామినేట్ అయ్యారు.వీరు ప్రస్తుతం గవర్నమెంట్ డిగ్రీ (వి.ఆర్.కె) కాలేజ్ నిడదవోలు ప్రిన్సిపాల్ గా పని చేస్తున్నారు. ఈసీ మెంబర్ గా నియమించిన ప్రభుత్వానికి యాప్షీ చైర్మన్ హేమచంద్రరెడ్డి, వీసీ ఆచార్య కె.పద్మరాజు, రిజిస్ట్రార్ జి.సుధాకర్ కు కృతజ్ఞతలు తెలియజేసారు. తొలి సమావేశం విజయవంతంగా జరిగిందని విశ్వవిద్యాలయ అభివృద్ధికి సంబంధించిన పలు విషయాలను చర్చించామని తెలిపారు. యూనివర్సిటీ ప్లాన్ ఆఫ్ యాక్షన్ పై చర్చించి నిర్ణయాలు తీసుకుంటున్నామని అన్నారు.

## డా.కె.నూకరత్నం, యూనివర్సిటీ ఇంజనీర్, ఈసీ మెంబర్



యూనివర్సిటీ కాలేజెస్ టీచర్స్ కేటగరిలో ఈసీ మెంబర్ గా నామినేట్ అయ్యారు. ఈమె యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, డిపార్టమెంట్ ఆఫ్ జియాలజీ అసోసియేట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్నారు. అలాగే యూనివర్సిటీ ఇంజనీర్ గా, ఉమెన్స్ సెల్ కోఆర్డినేటర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈసీ మెంబర్ గా నియమించిన ప్రభుత్వానికి, అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. యూనివర్సిటీ ఇంజనీరింగ్ వివిధ భవనాల నిర్మాణం, సివిల్ వర్క్స్ వంటివి చేపట్టి అభివృద్ధిలో భాగస్వామ్యం కలిగి ఉన్నారు. అదే నిబద్ధతతో ఈసీ మెంబర్ గా యూనివర్సిటీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

## వసంత లక్ష్మి ఎ.ఎస్.డి. కాలేజ్ లెక్చరర్, ఈసీ మెంబర్



విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాల లెక్చరర్ కేటగిరిలో ఈసీ మెంబర్ గా నామినేట్ అయ్యారు. ఈమె ఎ.ఎస్.డి. ఉమెన్స్ కాలేజ్ కాకినాడ లో లెక్చరర్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఈసీ మెంబర్ గా నియమితులైనందుకు సంతోషాన్ని వ్యక్తం చేశారు. యాప్షీ చైర్మన్ హేమచంద్రరెడ్డి, వీసీ ఆచార్య కె.పద్మరాజుకు ధన్యవాదాలు తెలియజేశారు. మొదటి ఈసీ మీటింగ్ విశ్వవిద్యాలయ విద్య, ఆర్థిక అభివృద్ధి సంబంధిత అంశాలపై చర్చ జరిగింది. భవిష్యత్ లో విశ్వవిద్యాలయాన్ని ఏ విధంగా అభివృద్ధి చేయాలనే విషయాలను వీసీ సూచించారు. దానికి అనుగుణంగా మేమంతా కృషి చేస్తామని తెలియజేసారు.

## డా.షేక్ సులేమాన్, ఈ.డి.సి.ఐ.ఎల్ జనరల్ మేనేజర్, ఈసీ మెంబర్



ఇండస్ట్రీ, ఆక్వాకల్చర్, ట్రేడ్ కామర్స్, ఎడ్యుకేషన్, పబ్లిక్ లైఫ్, లీగల్ ప్రొఫెషన్ అండ్ సోషల్ వర్క్ వంటి కేటగిరీలలో ప్రతినిధ్యం వహిస్తూ ఈసీ మెంబర్ గా నామినేట్ అయ్యారు.వీరు ఆంధ్రయూనివర్సిటీ డిపార్టమెంట్ ఆఫ్ పొలిటికల్ సైన్స్ అండ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ లో ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్ గా, జె.ఎన్.టి.యు.కె. లో హానరరీ అడ్వైజర్ ఫర్ ది ఫోరన్ యూనివర్సిటీ రిలేషన్స్ లో సేవలందిస్తున్నారు. ఎడ్యుకేషనల్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్ కు జనరల్ మేనేజర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈయన 17 సంవత్సరాలు టీచింగ్‌లో మరియు 15 సంవత్సరాలు %జుణజ×ూ% యొక్క ఇంటర్నేషనల్ స్టూడెంట్ ప్లేస్‌మెంట్స్/అడ్వైజరీ/టెక్నికల్ సపోర్ట్ గ్రూప్‌లో సేవలందించారు. విదేశాల్లో భారతీయ విద్యను ప్రోత్సహించడానికి విశేష కృషి చేసారు. ఈసీ మెంబర్ గా నియమించిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. విదేశీ విద్యార్థులను నన్నయ విశ్వవిద్యాలయానికి తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని, భారతదేశంలో ఉత్తమ విశ్వవిద్యాలయంగా వివిధ రంగాల్లో తీసుకువెళ్ళేందుకు ప్రయత్నిస్తాననీ,యూనివర్సిటీలో వీసీ సహకారంతో ప్లేస్మెంట్స్ పెరిగేందుకు కృషి చేస్తానని అన్నారు.

## గంధం నారాయణరావు

### ప్రెసిడెంట్ అండ్ కరస్పాండెంట్ లిటిల్ రోస్ డిగ్రీ కాలేజ్, ఈసీ మెంబర్



ఇండస్ట్రీ, ఆక్వాకల్చర్, ట్రేడ్ కామర్స్, ఎడ్యుకేషన్, పబ్లిక్ లైఫ్, లీగల్ ప్రొఫెషన్ అండ్ సోషల్ వర్క్ వంటి కేటగిరీలలో ప్రతినిధ్యం వహిస్తూ ఈసీ మెంబర్ గా నామినేట్ అయ్యారు. ఈయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రైవేటు డిగ్రీ కళాశాల సంఘం వైస్ ప్రెసిడెంట్ గా, నన్నయ యూనివర్సిటీ ప్రైవేట్ బీఈడీ కళాశాలల సంఘం గౌరవ అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగిగా విద్యారంగంలో 35 సంవత్సరాలు, విభాగాధిపతిగా, సీనియర్ లెక్చలర్ గా, వైస్ ప్రిన్సిపాల్ గా కాలేజీలలో సేవలందించారు. ప్రస్తుతం ద్రాక్షారామంలోని లిటిల్ రోస్ డిగ్రీ కాలేజ్ ప్రెసిడెంట్ అండ్ కరస్పాండెంట్ వ్యవహరిస్తున్నారు. ఈసీ మెంబర్ గా నియమించిన ప్రభుత్వానికి, అధికారులకు కృతజ్ఞతలు తెలియజేసారు. నన్నయ యూనివర్సిటీ లో నూతన భవనాల నిర్మాణం, అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. వీసీ కె.పద్మరాజు ప్రోత్సాహంతో యూనివర్సిటీకి నాక్ లో మంచి గ్రేడ్ తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తామన్నారు.

## రాజ్ కుమార్, జనరల్ మేనేజర్,సప్తగిరి హేచరీస్, ఈసీ మెంబర్



ఆక్వాకల్చర్ రంగం నుండి ప్రతినిధ్యం వహిస్తూ ఈసీ మెంబర్ గా నామినేట్ అయ్యారు. ఈయన దేవి ఫిషరీస్, దేవీ ఆక్వా ఫీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కు జనరల్ మేనేజర్‌గా పనిచేశారు. నేషనల్ సెంటర్ ఫర్ సస్టైనబుల్ ఆక్వాకల్చర్ (%ఛీజుజూూ%), కాకినాడ (మెరైన్ ప్రొడక్ట్ ఎక్స్‌పోర్ట్ డెవలప్‌మెంట్ అథారిటీ (%వీూజుణూూ%), భారత ప్రభుత్వంలో చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా బాధ్యతలు నిర్వహించారు. ప్రస్తుతం సప్తగిరి హేచరీస్ జనరల్ మేనేజర్‌గా పని చేస్తూ ప్రధానంగా హేచరీలలో రొయ్యల విత్తనోత్పత్తిలో సాంకేతిక అప్‌గ్రేడేషన్‌ను చూస్తున్నారు. బ్రూడ్-స్టాక్ మల్టిప్లికేషన్ సెంటర్‌లో కూడా పాల్గొంటున్నారు. ఈసీ మెంబర్ గా నియమించిన ప్రభుత్వాధికారులకు, చైర్మన్ ఆచార్య పద్మరాజుకు కృతజ్ఞతలు తెలియజేశారు. తొలి ఈసీ సమావేశంలో నన్నయ యూనివర్సిటీలోని అధ్యాపకుల నియామకాలకు సంబంధించిన రేషనలైజేషన్ అంశంపై చర్చించామనీ, విశ్వవిద్యాలయ అభివృద్ధికి సంబంధించి వివిధ అంశాలపై చర్చించి, ఆయా రంగాల్లోని నిష్ణాతులైన వారందరిని కలుపుకొని ఉన్నత విద్యా ప్రమాణాలు కలిగిన విశ్వవిద్యాలయంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని అన్నారు.


## వై.సత్యనారాయణ, విశ్రాంత వాణిజ్య పన్నుల శాఖ అదనపు కమిషనర్, ఈసీ మెంబర్



ఇండస్ట్రీ, ఆక్వాకల్చర్, ట్రేడ్ కామర్స్, ఎడ్యుకేషన్, పబ్లిక్ లైఫ్, లీగల్ ప్రొఫెషన్ అండ్ సోషల్ వర్క్ వంటి కేటగిరీలలో ప్రతినిధ్యం వహిస్తూ ఈసీ మెంబర్ గా నామినేట్ అయ్యారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వాణిజ్య పన్నుల శాఖలో అదనపు కమిషనర్‌గా పనిచేసి 2016లో పదవీ విరమణ చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో గ్రూప్-ఎ అధికారిగా ఆంధ్రప్రదేశ్ తెలంగాణ లలో పలు ప్రాంతాలలో విశేష సేవలందించారు. 1984 సివిల్ సర్వీసెస్ బ్యాచ్ నుండి ఐ.ఓ.ఎఫ్.ఎస్. అధికారిగా కేంద్ర ప్రభుత్వంలో పనిచేశారు. ఈయన ఐపిఎస్ ర్యాంక్ కూడా సాధించారు. ప్రభుత్వ ఉన్నతాధికారిగా ఉంటూ నిత్య విద్యార్థిగా విద్య, పరిశోధనల పట్ల ఆశక్తితో విజ్ఞానాన్ని మరింత పెంచుకున్నారు. వ్యక్తిత్వ వికాసం మరియు వ్యక్తిగత ప్రభావంపై అనేక స్థానిక వర్క్‌షాప్‌లకు హాజరవ్వడంతో పాటు ప్రపంచ స్థాయిలో వివిధ సెమినార్లకు హాజరయ్యారు. విద్యార్థులను బాధ్యతయుత పౌరులుగా తీర్చిదిద్ది సమాజానికి అందించడమే విశ్వవిద్యాలయాల ప్రధాన కర్తవ్యమని భావిస్తున్నానన్నారు. విద్యార్థుల వ్యక్తిత్వాన్ని మెరుగుపరచి, నైపుణ్యాలను పెంపొందించడం ద్వారా విశ్వవిద్యాలయ అభివృద్ధి, సమాజాభివృద్ధి జరుగుతుంది కాబట్టి విశ్వవిద్యాలయాలు విద్యార్థుల్లో విశ్వజనీనమైన ఆలోచనలను, విజ్ఞానాన్ని అందించేవిగా పలు కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు.

# గురువేనమః

భారతీయ సమాజం తల్లిదండ్రుల తర్వాత అక్షరాలు దిద్దించిన గురువులకు పెద్దపీట వేసింది."నేటి బాలలే రేపటి పౌరులు" ఆ పౌరులను బాధ్యతాయుతమైన వ్యక్తులుగా తీర్చిదిద్దేది గురువు మాత్రమే.అందుకే ప్రాచీన కాలంనాటి గురుకుల విద్యావిధానం నుంచి నేటి ఆన్లైన్ విద్యావిధానం వరకు ఉపాధ్యాయులు సమాజంలో గౌరవప్రదమైన స్థానాన్ని సంపాదించారు. దేశ నిర్మాణంలో ఉపాధ్యా యుల పాత్ర చాలా కీలకమైనది.అందుకే "దేశ భవిష్యత్ తరగతి గదిలో నిర్మాణం అవుతుంది" అని డాక్టర్ డి.ఎస్.కొఠారి చెప్పిన మాటలు అక్షర సత్యాలు. "దేర్ ఈజ్ నో నాలెడ్జ్ వితౌట్ టీచర్స్...టీచర్ ఈజ్ ప్రొవైడర్స్ ఆఫ్ నాలెడ్జ్ అండ్ విజడం" అనగా విద్యార్థుల జ్ఞాన సమపార్జనలో భవిష్యత్ నిర్మాణంలో ఉపాధ్యాయునికున్న ప్రాధాన్యతను తెలపడానికి ఇంతకు మించిన పదాలు అక్కర్లేదు. వజ్రం ఎంత గొప్పదైన దానిని సానపెడితేనే మరింత మెరుగవుతుంది. అలాగే విద్యార్థుల్లో దాగి ఉన్న సామర్థ్యాలను వెలికి తీసి సానబెట్టిన వజ్రాల్లాగా చేసేది ఉపాధ్యాయుడు మాత్రమే.ఎందుకంటే సాధారణ ఉపాధ్యాయుడు పాఠం చెప్తాడు.ఉత్తమ ఉపాధ్యాయుడు పాఠం బోధిస్తాడు.కానీ గొప్ప ఉపాధ్యాయుడు పాఠం నేర్చుకోవడానికి ప్రేరణ కలిగిస్తాడు.ఇందుకు ఉదాహరణగా జ్యోతిబాపూలే,సావిత్రి బాయి పూలే,సర్వేపల్లి రాధాకృష్ణన్,అబ్దుల్ కలాం వంటివారిని చెప్పుకోవచ్చు. "నేను దేశానికి ప్రధానమంత్రి కావచ్చు గాని గురువు ముందు విద్యార్థిగానే ఉంటాను"అని నెహ్రూ చెప్పిన మాటలు కానీ..."నా గురువు నాలో ఆత్మవిశ్వాసం పెంపొందించే శ్రీకృష్ణుడైతే నేను ఆ జ్ఞానామృతం స్వీకరించే అర్జునుడు వంటి వాడినని" గాంధీజీ చెప్పిన మాటలు కానీ..."నా తరంలో నేను దర్శించిన మహనీయుడు నా గురువు మాత్రమే" అని స్టాలిన్ అన్న మాటలు కానీ గురువు గొప్పతనాన్ని వివరిస్తాయి.అంతేకాకుండా ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చిన సర్వేపల్లి రాధాకృష్ణన్ "నేను ఏదో ఒక రోజు మాజీ అధ్యక్షుడు అవుతానేమో కానీ మాజీ విద్యావేత్తను మాత్రం కాను" అని చెప్పడం ఉపాధ్యాయ వృత్తి పట్ల ఆయనకున్న గౌరవాన్ని తెలుపుతుంది. ఏది ఏమైనా గురువుగా నిలబడే అవకాశం రావడం ఒక మహాభాగ్యం. మనలో మనం ఉన్నత స్థానానికి కారణమవుతున్న గురువులందరికి నమస్సులు అర్పించుకోవటం మన బాధ్యత.



**బి.సుశాంత్ కుమార్**

# ఆదర్శ గురువు

సామాన్య ఉపాధ్యాయ వృత్తిని చేపట్టి ఉపరాష్ట్రపతి తర్వాత భారత అత్యున్నత రాష్ట్రపతి పదవిని అలంకరించిన సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి నాడు ఆయన గౌరవంగా సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటున్నాము. 1888 సెప్టెంబర్ 5న ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలోని తిరుత్తని అనే చిన్న గ్రామంలో వీరస్వామి, సీతమ్మ దంపతులకు జన్మించారు. 21 సం.కే మద్రాస్ ప్రెసిడెన్సీ కళాశాలలో ఆచార్యునిగా నియమితులయ్యారు.1929 లో ఇంగ్లాండ్ లోని మాంచెస్టర్ కాలేజ్ ప్రిన్సిపాల్ గా,ఆ తర్వాత ఆక్స్ ఫర్డ్ విశ్వవిద్యాలయానికి ఆచార్యునిగా పనిచేశారు. మైసూర్,కలకత్తా,మద్రాస్ యూనివర్సిటీలలో ఆచార్యునిగా పనిచేశారు. 1931 లో ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సిలర్ గా నియమితులయ్యారు.



ఒక తత్వవేత్తగా,రాయబారి గా,విద్యాసంస్కరణల కమిటీ చైర్మన్ గా, ఉపరాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా సేవలందించిన ఘనత సర్వేపల్లి రాధాకృష్ణన్ ది.అందుకే 1954లో భారత అత్యున్నత పురస్కారమైన భారతరత్న అవార్డును పొందారు. సంస్కృత భాషలో ఉన్న భగవద్గీత,బ్రహ్మ సూత్రాలు, ఉపనిషత్తులను ఆంగ్ల భాషలో వ్యాఖ్యానం రాసి ఎంతోమందిని ఆశ్చర్యపడేలా చేశారు. అలాగే ప్రపంచవ్యాప్తంగా 100 కు పైగా డాక్టరేట్లు పొందడం ఇంకెవరికి సాధ్యం కాని విషయం.అలాగే దాదాపు 100 వరకు గ్రంథాలు రచించారు.వీటిలో ప్రముఖంగా చెప్పుకోవాల్సింది "ఇండియన్ ఫిలాసఫీ" "ద హిందూ వ్యూ ఆఫ్ లైఫ్" "ద ఐడియల్ వ్యూ ఆఫ్ లైఫ్" "ఫ్రీడమ్ అండ్ కల్చర్" "ది గ్రేట్ ఇండియా" వంటి గ్రంథాలు ప్రపంచవ్యాప్తంగా ఎంతో ప్రాచుర్యం పొందాయి.దాదాపు 15 సార్లకు పైగా నోబెల్ సాహిత్య బహుమతికి, 11 సార్లు నోబెల్ శాంతి బహుమతికి నామినేట్ కావడం అంటే మాటలు కాదు.ఆయన ఉపాధ్యాయ వృత్తిలో ఎంతలా లీనమై విద్యార్థులకు విషయాన్ని బోధించేవారంటే ఒకసారి మద్రాసు నుంచి కలకత్తా విశ్వవిద్యాలయానికి ఉప కులపతిగా వెళుతున్న ప్పుడు పూలతో అలంకరించిన గుర్రపు బగ్గీని మైసూర్ రైల్వే స్టేషన్ వరకు విద్యార్థులు లాక్కొని వెళ్లారంటే ఆయన విద్యార్థులకు ఎంత చేరువయ్యారో తెలుస్తుంది. ఎందుకంటే గురువు స్థానానికి ఆయన ఇచ్చే గౌరవం అలాంటిది. విద్యార్థులే కాదు ప్రపంచవ్యాప్తంగా ఎంతో ప్రఖ్యాత,అత్యున్నత స్థితిలో ఉన్న వాళ్లు కూడా రాధాకృష్ణన్ ను ఆదర్శ గురువుగా భావించేవారంటే ఆయన ప్రత్యేకత ఏంటో మనకు అర్థమవుతుంది. అందుకే ఆయన తన స్వీయ చరిత్రలో ఆదర్శవంతమైన గురువు ఎలా ఉండాలో,ఆధునిక సమాజానికి ఎటువంటి గురువు అవసరమో చక్కగా వివరించారు.ఎందుకంటే ఒక ఆదర్శవంతమైన గురువే తన ఆదర్శ భావాలను విద్యార్థులకు బోధించగలరు కాబట్టి. ఇటువంటి ఆదర్శ గురువులు నేటి సమాజానికి, మనకు ఎంతో అవసరం.

**- బి.సుశాంత్ కుమార్, ఎంఎస్సీ,బి.ఎడ్,ఎం.ఎడ్**

ప్రచురణ : మీడియా సెల్, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం-రాజమహేంద్రవరం, ఈమెయిల్ :- nannayavani@aknu.edu.in